ఆర్ఈసిఎస్ పర్సన్ ఇంచార్జ్ గా కలెక్టర్ విజయకృష్ణన్ బాధ్యతలు

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్) లిమిటెడ్ కశింకోట పర్సన్ ఇంచార్జ్ గా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ శాఖ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ఈసిఎస్), కాసింకోటకు అధికారిక పర్సన్-ఇన్-చార్జ్‌గా నియమిస్తూ వ్యవసాయం సహకార శాఖ ప్రభుత్వ ఉత్తర్వులు జారిచేసిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అడిట్ అధికారి ఎం.శ్యామల, అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్.ఈ.సి.ఎస్) ప్రాజెక్ట్ ఇంజనీర్ జె. ప్రసాద రావు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గౌరమ్మ సారెఊరేగింపు

విశాలాంధ్ర-అనకాపల్లి: గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద ఉత్సవకమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావునాయుడు గారి ఆధ్వర్యంలో.. కొణతాల నూకమహాలక్ష్మీనాయుడు దంపతులు పొలిమేర రవి దంపతులచే అతి ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం నిర్వహించారు.. వధూవరులుగా అలంకృతులైన శ్రీ గౌరీపరమేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం ఆలయ పురోహితులు నేతేటి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యం లో అంగరంగ వైభోగం గా కళ్యాణం జరిపించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన భారీ సారె ఊరేగింపు ను జనసేన పార్టీ నాయకులు భీమర శెట్టి రామకృష్ణ (రాంకీ) ప్రారంభించగా .. తీన్మార్, బ్యాండ్, సన్నాయిమేళం, తాడు పెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో.. డిజే దరువుల సందడి లో వేలాది మంది యువకులు, అని వీధుల నుంచి విచ్చేసిన రెండు వేలమంది ముత్త యిదువులు స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణకానుకలు గా సమర్పించడానికి తీసుకొచ్చినబూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు, పాలముంజలు వంటి తినుబండరాలతో పాటు పసుపు కుంకుమ లు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు, వాహనాలు, ఇంటి ఫర్నిచర్‌లతో సతకంపట్టు నుండి సంతబయల, చింతావారి వీధి, మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా జరిగిన ఊరేగింపు లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, భక్తులకు ఆ ప్రసాదాన్ని పంచారు. అంగరంగ వైభోగంగా జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, సూరిశెట్టి నర్సింగరావు, బుద్ధ భూలోకనాయుడు, కొణతాల కృష్ణంరాజు, కాండ్రేగుల శ్రీను, కెఎం. నాయుడు, పొలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు, గండేపల్లి మురళీ, దొడ్డి భోగేషు, బుద్ధ సంతోష్, పెంటకోట సత్యనారాయణ, విల్లా సత్యనారాయణ, పెంటకోట లక్ష్మీనారాయణ, మళ్ళ రాజు, కొణతాల లోకేష్, పొలమరశెట్టి సూర్య, దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి కార్మిక కర్షక ప్రజా సమస్యలను తీసుకెళ్తా...

ఏ.పీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మండలంలో నెలకొన్న, తాను స్వయంగా పరిశీలించిన ప్రజా సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి చేరవేసి, పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏ.పీ ఎక్సైజ్ భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అధ్వర్యంలో చోడవరం మండలంలో బుధవారం మంత్రి రవీంద్ర అధికారిక పర్యటన చేపట్టారు. మండలంలోని గంధవరంలో విత్తన కేంద్రం వివరాలను మేనేజర్ ఏ నాగ సాయిబాబు తెలిపారు. 4.7 కోట్ల రూపాయల వ్యయంతో ఐదు ఎకరాలు విస్తీర్ణంలో 20,000 చదరపు అడుగులు వైశాల్యంలో 16 వేల క్వింటాళ్ల విత్తనం నిల్వ సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ఈ మార్చి 31 నాటికి నిర్మాణం పూర్తి కావస్తుందని భవనానికి కావాల్సిన కరెంటు పరిసర మౌలిక సదుపాయాలను కల్పించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రిని కోర త్వరగా జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. మంత్రి రవీంద్ర కు గోవాడ సుగర్స్ లో కార్మికులు, కర్షకుల సమస్యలను కార్మిక సంఘం అధ్యక్షుడు కె. భాస్కరరావు మంత్రికి విన్నవించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు చెల్లించవలసిన వేతన బకాయలు చెల్లించకపోవడంతో సంక్రాంతి పండుగ పూట కుటుంబాలతో వస్తులున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని సహకార రంగంలో అన్నింటా అగ్రగామిగా నిలిచిన గోవాడ సుగర్స్ పై రెండు నియోజకవర్గాల్లోని సుమారు లక్ష మందికి పైగా వ్యవసాయ, కార్మిక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్సీడిసీ నుండి సుమారు 200 కోట్లు రూపాయిలు రుణంతో ఫ్యాక్టరీ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు డిస్టలరీ యూనిట్ ఏర్పాటు చేసి, సభ్య రైతులకు కార్మికులకు గిట్టుబాటయ్యే ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. ఫ్యాక్టరీ పరిధిలో రెండు నియోజకవర్గాల్లోను చెరుకు సాగును ప్రోత్సహించి, ఆప్కాబ్ రుణాలను వన్ టైం సెటిల్మెంట్ చేసి, ఫ్యాక్టరీను ఆర్థిక భారం నుండి కాపాడాల్సిందిగా కోరారు. అనంతరం నిర్మాణం మధ్యలో ఆగిన తహసీల్దార్ కార్యాలయం రైతు బజార్లను మంత్రి పరిశీలించారు. జిల్లా జడ్జి నుండి ముందస్తు అనుమతులు లేకపోవడంతో స్థానిక కోర్టు భవనముల సముదాయం లో నిర్మాణాలు మధ్యలో ఆగిన భవనాలను మంత్రి పరిశీలించలేకపోయారు. కోర్టు భవనముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల దేవిడ్ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, జా యింట్ కలెక్టర్ జాహ్నవి, ఆర్డీవో షేక్ ఆయిషా, ఫ్యాక్టరీ ఎండి వివి సన్యాసినాయుడు, చోడవరం ఎంపీపీ గాడి కాశమ్మ, తహసిల్దార్ ఏ. రామారావు, ఎంపీడీవో ఆంజనేయులు, బార్ అసోసియేషన్ కార్యదర్శి జి. కృష్ణవేణి, టిడిపి లీగల్ కార్యదర్శి గూనూరు లక్ష్మీనారాయణ, చీపురుపల్లి సూర్యనారాయణ, చోడవరం పదవ వార్డ్ మెంబర్ నేమాల ధనలక్ష్మి హరి, మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం పిఆర్ఓ గా పుట్ట మోహన్ రావు

విశాలాంధ్ర-మాడుగుల: అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పుట్టా మోహన్ రావు ను నియమిస్తూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు ఈసందర్భంగా సత్యనారాయణ అయన మాట్లాడుతూ మోహనరావు గత 15 సంవత్సరాలుగా కింతలి గాదిరాయి వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షునిగా క్లబ్ అధ్యక్షునిగాజోన్ చైర్మన్ జిల్లా సభ్యునిగా జంపిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ గా వాసవి మాత కి సేవలు అందిస్తున్నరన్నారు తన స్వగ్రామైన సత్యవరం మోదమాంబ ఆలయ కమిటీ చైర్మన్ గా రామాలయం శివాలయం కమిటీల సభ్యులుగా కూడా వ్యవహరిస్తున్నారన్నారు ఈయన సేవలను గుర్తించిన ఆర్యవైశ్య మహాసభ మాడుగుల చీడికాడ కే కోటపాడు దేవరపల్లిచోడవరం మండలాలకు నియమించడం పట్ల ఆయా మండలాల వాసవి క్లబ్బులు ఆర్యవైశ్య మహాసభ కమిటీలు అభినందనలు తెలిపాయి నాపై నమ్మకంతో నన్ను ప్రోత్సహించి మరో బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షునికి, జిల్లా అధ్యక్షునికి కమిటీకి మోహనరావు ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఈ నెల 23 న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఇరువాడ దరి స్థానిక జి .ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ లు హాజరువుతారని తెలిపారు. కావున మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానుల, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం 6గంటల నుండి విందు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బల్క్ డ్రగ్ పార్క్ ప్రాంతాన్ని సిపిఐ పరిశీలన

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ పనులు పరిశీలన అనంతరం సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ, పర్యావరణానికి ,ప్రజలకు హాని కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలు, అభిప్రాయాలు , ప్రజా ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని బల్క్ డ్రగ్ పార్క్ ఎటువంటి పరిస్థితులల్లో ఏర్పాటు చేయకూడదన్నారు. ఈ ప్రాంతంలో భూముల కోల్పోయిన రైతులు, మత్స్యకారులు, కళ్ళుగీత కార్మికులు, దళితులు, కూలీలు బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే ఏర్పడిన హెటిరో డ్రగ్ రసాయన కంపెనీతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మరో బల్క్ డ్రగ్ తీసుకువచ్చి ఈ ప్రాంతం ప్రజానీకం ఆరోగ్యాలు, ప్రాణాలు, మత్స్యకారుల ఉపాధి దెబ్బతీయటానికి ప్రభుత్వం పూనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు పునరాలోచించి బల్క్ డ్రగ్ పార్క్ ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో కలిసొచ్చిన పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు పాటిస్తే చెరుకులో అధిక దిగుబడి



విశాలంధ్ర-అచ్యుతాపురం : మెళకువలు పాటిస్తే చెరుకు పంటలో అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు . బుధవారం మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పండిస్తున్న చెరుకు దిగుబడి పై సర్వే నిర్వహించారు . రైతులు అదారి కృష్ణ , శరగడం వెంకట అప్పారావు తయారు చేస్తున్న చెరుకు దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు వండించే చెరుకు దిగుబడి పై సర్వే నిర్వహించి , మరింత ఉత్పత్తి పెంచడానికి చెరుకు రైతుకు ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తామన్నారు . గ్రామాలలో రైతులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతు నష్టం వాటిల్లకుండా పరిశోధన చేసి దిగుబడి పెంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులుగా అందుబాటులో ఉంటారన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నీరజా , గ్రామ ఉపసర్పంచ్ భీశెట్టి రాము , అదారి కృష్ణ , అర్జున్ , ఆనంతరావు , వెంకట అప్పారావు , విఆర్ఏ శివలంక కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయండి

ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కె.కోటపాడు: నిర్మాణం పనులు సకాలంలో ప్రారంభించి నాణ్యతతో పూర్తిచేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన స్థానిక జడ్పీ హైస్కూల్ సందర్శించారు. ప్రాంగణంలో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.38.63 లక్షల వ్యయంతో స్థానిక జడ్పీ హైస్కూల్ కు నిర్మించనున్న ప్రహరీ గోడలకు సంబంధించి స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్వ శిక్ష అభియాన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బలక్ష్మి, స్కూల్ హెచ్ఎం పద్మావతితో మాట్లాడారు. ఇటు స్కూల్ కు ఆవరణలో ఉన్న హాస్టల్ కు ప్రహరీ గోడల నిర్మాణానికి పలు సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే బండారుతోపాటు మండల విద్యా శాఖ అధికారులు కూనిరెడ్డి సత్యనారాయణ, డి.వి.డి.ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, నాయకులు దోకల నరసింహమూర్తి, భూపతి అప్పలరాజు, సబ్బవరపు రామునాయుడు, జూరెడ్డి రాము, పూడి నారాయణమూర్తి, దాడి ఎరుకునాయుడు, బొడ్డు అక్కునాయుడు, వెలగల పైడంనాయుడు, యడ్ల రమేష్, వంటాకు శీను, దొగ్గ ఉమాశంకర్, రెడ్డి రామస్వామి, జోగ కుల్లోడు తదితరులు ఉన్నారు.

వృద్ధ దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-మున గపాక: మండ లంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరా గీతాప్ర చార సమితి వారి ఆధ్వ ర్యంలోగ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు నేతృత్వంలో 60 సంవత్సరాలు దాటిన 16 మంది దంపతులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి కన్వీనర్ శరగడం పరదేశినాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం కుటుంబ వ్యవస్థ బలహీనపడుతుందని తల్లిదండ్రుల పట్ల, వృద్ధుల పట్ల గౌరవం తగ్గిపోతుందని, ప్రభుత్వం పెన్షన్ ఇస్తే తప్ప, వృద్ధులు బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారని ఈ పద్ధతి, పరిస్థితి మారాలన్నారు. గీతా ప్రచాలసమితి సభ్యుడు గణేశ్ మాష్టారు మాట్లాడుతూ మునగపాకలో పరిసర గ్రామాలలో గత 10 సంవత్సరాల నుండి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని, నిజానికి ఇలాంటి కార్యక్రమాలు, ఎవరింటిలో వారే ఎవరి తల్లిదండ్రులకు వారు చేసుకుంటూ తల్లిదండ్రులకూ సంతోషాన్ని కలిగించాలని అన్నారు. ఇలాంటి సంస్కృతి, సంస్కారాలు వ్యాప్తి చేయడం కోసమే సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. గ్రామ సర్పంచ్ నూకరాజు పెద్దలందరినీ రప్పించి కార్యక్రమం చక్కగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మళ్ల వరహా నరసింహారావు, మళ్ల జోగినాయుడు, మళ్ల సంతోష్, యల్లపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

26న నెహ్రూచౌక్ లో ర్యాలీ, నిరసన

విశాలాంధ్ర-అనకాపల్లి: కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26 న రిపబ్లిక్ డే సందర్భంగా, దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అనకాపల్లిలోని దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా భాగస్వామ్య సంఘాలు బుధవారం సమావేశమయ్యాయి. జనవరి 26న అనకాపల్లిలోని నెహ్రూ చౌక్ జంక్షన్ లో నిరసన, ర్యాలీ కార్యక్రమాలు చేపడతామని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు పేద ప్రజానికిమంతా విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానికంగా ఉన్న వ్యవసాయాధారిత పరిశ్రమలైన షుగర్ ఫ్యాక్టరీలను కాపాడాలని, తుంపాల సుగర్ ఫ్యాక్టరీ లో జరుగుతున్న అక్రమాలు పై తగిన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు గాడి బాలు, రైతుకూలీసంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, ఏపీ రైతు సంఘం నాయకులు గండి నాయన బాబు, తేలయ్య బాబు, ప్రజా రాజకీయ వేదిక నాయకులు కనిశెట్టి సురేష్ బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి

విశాలాంధ్ర-రాంబిల్లి : మండలంలో అప్పన్నపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో లాలం వెంకటేశ్వరులు(65) అనే వృద్ధుడు మృతి చెందారు. ఈ ఘటనపై రాంబిల్లి సిఐ సి.హెచ్.నర్సింహారావు తెలిపిన వివరాల మేరకు అప్పన్నపాలెం గ్రామానికి చెందిన లాలం వెంకటేశ్వరులు అనే వృద్ధుడు రోడ్డు దాటుతున్న సమయంలో అటువైపుగా వెళ్తున్న బైకు ఢీకొనడంతో గాయాలైన అతనిని రాంబిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నర్సింహారావు తెలియజేశారు.

ప్రేమ సమాజంలో అమర్నాథ్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర -యలమంచిలి: మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీపీ బోదేపు గోవిందు, వైఎస్ఆర్సిపి జిల్లా ఇన్చార్జి బొద్దేడ ప్రసాద్ ఆధ్వర్యంలో యలమంచిలి ప్రేమ సమాజంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లు త్రినాథ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు పీలా త్రినాథ్, గొర్ల వెంకట్, పోలరౌతు నర్సింగరావు, మత్రి రాజు, ఆశ్రమ నిర్వాహకులు, రామకృష్ణ స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ అమ్మాయి .. అమెరికన్ అబ్బాయి ఒక్కటైన వేళ..

విశాలాంధ్ర-అనకాపల్లి: ప్రేమకి, పెళ్లికి కులాలు మతాలు కాకుండా ప్రాంతాలు, రాష్ట్రాలు, దేశాలు, విదేశాలు అనే సంబంధం లేకుండా పెళ్లి బంధంతో ఒక్కటవుతున్న అనేక జంటలను గత కొద్ది సంవత్సరాలుగా చూస్తున్నాము. జిల్లా కేంద్రంలో ఈనెల 22న వేదమంత్రాల సాక్షిగా పెద్దల సమక్షంలో భారతీయ అమ్మాయి అమెరికా అబ్బాయి మూడుముళ్ల బంధంతో ఒక్కటైన వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. దక్షిణ మధ్య రైల్వేలో (అనకాపల్లి) సెక్షన్ ఇంజనీర్గా పనిచేస్తున్న.యాళ్ల దేవసహాయం కుమార్తె షీలా,(ఇంగ్లీష్ లెక్చరర్, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ నక్కపల్లి) యు.ఎస్.ఎ లోనిఒహియో స్టేట్ నివాసితులు ఆంబ్రోస్ శ్రీమతి దంపతుల కుమారుడు జకర్యాల పవిత్రను వివాహమాడారు.

ఇరువురి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ సాంప్రదాయ పద్ధతి లో వివాహం జరిపించారు. నూతన దంపతులకు హాజరైన బంధువులు తమ ఆశీర్వచనంతో దీవించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గొలుగొండ: భారతీయ జనతాపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు గొలుగొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చందక గౌరినాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరీనాయుడు మాట్లాడుతూ గత ఎన్నికలలో అనకాపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ గెలుపునకు ఆయన ఎంతగానో కృషి చేశారని, అదే విధంగా అనకాపల్లి జిల్లాలో పార్టీని బలోపేతం చేశారని అన్నారు. అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షునిగా మరలా ఆయనే ఎన్నికవ్వడం జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా రమణయాదవ్, చిక్కిరెడ్డి రాందాస్, యక్కల నాగేశ్వరరావు, నెల్లూరి సాంబశివ, అంకంరెడ్డి దుర్గాప్రసాద్, ఉప్పాటి శేషుకుమార్, నైదాన సాయిరాం, వనుముల అర్జబాబు, అంకంరెడ్డి లోవరాజు, గాడి నాగమణి, బొడ్డు చిన్నమ్మలు, సబ్బవరపు ధారబాబు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అమర్నాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గండి రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: మాజీ మంత్రి, విశాఖపట్నం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ కు పెందుర్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు గండి రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదినం పురస్కరించుకొని గండి రవికుమార్ బుధవారం విశాఖపట్నం దరి మింది లో ఉన్న ఆయన స్వగృహం కి వెళ్లి పూల గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బర్తడే కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గండి రవికుమార్ తో పాటు మండలం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు , ఉప సర్పంచ్ సిరపరపు వాసు ,ఐ డి బాబు , ఎమ్మెల్యే దేముడుబాబు , కరక రాము , గురి శ్రీనివాస్ ,బత్తిన వెంకట్ , గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పుల ప్రదర్శన

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాదులో లక్ష డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు, దీనికి మద్దతుగా ఈనెల 30వ తేదీన తునిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొండేపూడి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో వందల డప్పులతో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెదపూడి గవరయ్య మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు మాదిగల గుండె చప్పుడు ప్రపంచానికి వినిపించేలా ప్రతి మాదిగ ఉపకులాల బిడ్డలు హైదరాబాద్ నడిబొడ్డున జరగబోయే లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని దుర్గా కాలనీలో డబ్బులతో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సతీష్, అనంతపురం రాజు, మసురుపా నూకరాజు, సీలి విష్ణు, ఆరుగుల మోషే, డొక్కా అజయ్ బాబు, ఆరుగుల కృష్ణ, అనంతపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పశు వైద శాఖ నర్సీపట్నం డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నరేష్ అన్నారు. బుధవారం రామచంద్రపాలెం శివారు సన్యాసి రాజుపాలెం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు సంక్రమించే వ్యాధుల పైన, నట్టల నివారణ, ఎదకురాని, చూలు కట్టని, ఇతర గర్భ కోసం వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. 400 గొర్రెలు మేకలకు 55 పశువులకు నట్టల నివారణ మందులు అందజేశారు. పశుగ్రాసం, గోకులం షెడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపాలెం మాజీ సర్పంచ్ తెదేపా మండల బీసీ సెల్ అధ్యక్షులు నంబారు రాంబాబు, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, పశు వైద్యాధికారి హరిప్రియ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లో పళ్ళు పంపిణీ

విశాలాంధ్ర-యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం 25వ వార్డ్ లో గల రామాలయం 1990లో వరదల్లో శిధిలావస్థకు రాగ అప్పట్లో రామకృష్ణ మిషనరీ వాళ్ళు, ఎక్స్ ఎల్ కంపెనీ ఆర్థిక సహాయంతో నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ ఆ కంపెనీవారు గ్రామాన్ని మర్చిపోకుండా కంపెనీ చైర్మన్ అశ్వన్ నిషరీవ్ జన్మదిన సదర్భంగా కొత్తపాలెం గ్రామస్తులకు సహాయం చెయ్యాలనే దృక్పథంతో బుధవారం నాడు 60మంది నిరుపేదలకు దుప్పటలు, పళ్ళు ఎక్సెల్ కంపెనీ జనరల్ మేనేజర్ అజయ్ పాసే, హెచ్ఆర్ రాజవేణి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఆడారి భాస్కరరావు కంపెనీ ఎండికి జన్మదిన శుభాకాంక్షలు గ్రామం తరపున చెప్పి, పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎస్ సి ఎం అప్పారావు, గ్రామ కౌన్సిలర్ రాపేటి సంతోష్, గ్రామస్తులు ఆడారి అప్పారావు, దాడి వీరునాయుడు, రాపేటి సూరి అప్పారావు, రాపేటి వెంకటేష్, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

శీరందాసు నాయుడు s/o **చిన్న అప్పలనాయుడు** అను నేను 20-01-2025 (సోమవారం) నాడు రావికమతం మండలం గొంప గ్రామం నుంచి బైక్ పై అనకాపల్లి వెళుతూ ఉండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ నెంబర్: **ఆర్ 1855966** ఎక్కడో పడిపోయినది. పాస్‌పోర్టు ఎవరికైనా దొరికితే ఈ కింది సెల్ నెంబర్ కు తెలియజేస్తారని మనవి.

శీరందాసు అప్పలనాయుడు
4వ వీధి, శారదా కాలనీ, అనకాపల్లి
ఫోన్ నెంబర్: **9121312167**

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి : 2
గురువారం 23, జనవరి 2025

నేడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మునగపాక: ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం గురువారం ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం నాగులాపల్లి నందు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు లో భాగంగా కేక్ కటింగ్ తో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం కూడా జరిగింది కావున మండలంలోని కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నానని తెలిపారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి.సంధ్య

విశాలాంధ్ర-సబ్బవరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాల్లో ఈనెల 31వ తేదీ వరకు జరగనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి. సంధ్య అన్నారు. మండలంలోని మల్లునాయుడు పాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బోను దేముడమ్మ గంగునాయుడు , మాజీ ఎంపీపీ గండి దేముడు ప్రారంభించారు. ఈ పశు ఆరోగ్య శిబిరం లో 22 పశువులకి వైద్య పరీక్షలు, 23 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 10 పశువులకు చూడి తనిఖీలు, 48 దూడలకి నట్టల నివారణ మందులు, గొర్రెలకి నట్టల నివారణ మందులు వేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ బి. సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో అంతకాపల్లి పశు వైద్యాధికార డా. జి. అరుణ , విపి లక్ష్మణ రావు, పశు సంవర్ధక శాఖ సహాయకులు ఏ. రమేష్, డి. రమేష్, గోపాలమిత్ర దేముడుబాబు, ఎంపిటిసి గొర్లి కనకరాజు , సబ్బవరపు రవి, పాల సంగం అధ్యక్షులు సబ్బవరపు సత్యం ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ-పరవాడ: మండలంలోని వాడ చీపురుపల్లి సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా దాని పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాడ చీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం, తిక్కవానిపాలెం, దోసూరు పంచాయతీ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

తెలుగుదేశం పార్టీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర-కే కోటపాడు : ఈ మండలం ఆర్లే పంచాయతీ శివారు చింతపాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఆరు నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు నచ్చి వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. చింతపాలెం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ లక్ష్మీ సబ్బవరపు రామకృష్ణ చిరుకి ప్రసాద్ సబ్బవరపు పైడంనాయుడు బోలెం కోటేశ్వరరావు , శీరంరెడ్డి దేముడు సబ్బవరపు అప్పలనాయుడు తదితరులుకు ఎమ్మెల్యే బండారు పార్టీ కండువాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ సబ్బవరపు రామనాయుడు డోకల నరసింహమూర్తి రెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు. ..

ఘనంగా సీతారాముల వారి తీర్థ మహోత్సవాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని మొగలిపురం, గాలిభీమవరం, పైడివాడ గ్రామాలలో సీతారాముల తీర్థ మహోత్సవాలు ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములకు ఉదయం 6 గంటల నుండి గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ లు,గ్రామ ప్రజలు భక్తి ప్రవత్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొగలిపురం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ ఆధ్వర్యంలో సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గాలిభీమవరంలో సర్పంచ్ గొర్లి రాజేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పైడివాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ వద్దాది అప్పలరాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు యద్ల నాయుడు , ఉప సర్పంచ్ సిరపరపు వాసు , కరక రాము , గుర్ శ్రీనివాస్ , గోతిరెడ్డి అమ్మతల్లి , పైల రామునాయుడు ,గండి రవికుమార్ యువ సైన్యం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాలు తెరవాలి

విశాలాంధ్ర-కే కోటపాడు : పేదలకు ఎంతో ఉపయోగపడిన ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాలను తిరిగి ప్రారంభించాలని పలువురు కంటి రోగులు కోరుతున్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ప్రత్యేకంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్ధులు నిరుపేద కంటి రోగులు ఈ కేంద్రాలను నూరు శాతం వినియోగించుకునేవారు. ఇక్కడ ఏర్పాటుచేసిన అధునాతన మైక్రోస్కోప్ , స్లిప్ లాంప్ తదితర పరికరాలతో కంటి పనితీరు అంచనా వేసేవారు. వాటి ద్వారా అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం అత్యవసరమైన వారికి కంటి ఆపరేషన్లకు సిఫార్సు చేయడం చేసేవారు. అప్పట్లో ప్రతిరోజూ ఈ కేంద్రాలకు వందకు పైనే కంటి రోగులు వచ్చేవారు. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం కూడా ఈ కేంద్రాలను కొనసాగించారు. ప్రస్తుతం ఆరు నెలల నుండి ఈ కేంద్రంలో ఉన్న పరికరాలను తరలించేశారు. ఈ కేంద్రంలో కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ వైదేహి ఒక టెక్నీషియన్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కంటి పరీక్షలు , ఉచిత కళ్లద్దాలు పంపిణీ లేకపోవడంతో రోజుకు పదిమందిలోపే ఓపి ఉంటుంది. ఈ విషయమే డాక్టర్ వైదేహి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈఐ కేంద్రాల పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కంటి ఆపరేషన్లు ఇక్కడే నిర్వహించుకోవచ్చునని దీనికి ప్రత్యేకంగా ఒక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ కేంద్రాలు మరల ఆయన హయాంలోనే మూసివేయడం బాధాకరమని , వాటిని వెంటనే తెరిపించాలని పలువురు కోరుతున్నారు.

మాడుగులలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్యటన

విశాలాంధ్ర- వి.మాడుగుల: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకల పాటి రఘువర్మ బుధవారం మాడుగుల మండలంలో పర్యటించారు. 2025 మార్చిలో జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో భాగంగా ఆయన మండలంలోని జీ.అగ్రహారం జెడ్పీహెచ్ఎస్, వీరనారాయణం, గాదిరాయి, ఒమ్మలి, కింతలి, దిబ్బారు, సురవరం కేజీబీవీ, ఎం.కోడూరు, తాటిపర్తి, మాడుగుల జూనియర్ కళాశాలను సందర్శించారు. రానున్న శాసనమండలి ఎన్నికల్లో తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి బి.వెంకటపతిరాజు(వేణు), అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చిరికి దుర్గాప్రసాద్, విశాఖజిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్.జగదీశ్, కె.కృష్ణయ్య, చందన వర్మ, దత్తత్రేయ, మండల శాఖ ఉపాధ్యక్షులు ఎస్ఎన్వీడి. సూర్యనారాయణ, అల్లంగి నాగేశ్వరరావు, పెంటకోట సూరిబాబు, జిల్లా కౌన్సిలర్ ఆర్.జగన్నాధరావు,బి.సూర్యారావు, ఎస్.కోటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబి మాస్టారు, బండారు ముత్యాలనాయుడు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బంగారయ్య, జి.శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరంలో రహదారి భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరంలో నిర్వహించిన రహదారి వారోత్సవాలులో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా రవాణా అధికారి మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మనోహర్ మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు ప్రమాదాలను గుర్తించి, నియమిత వేగంతో నడపాలన్నారు. రవాణా శాఖ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వాహనం నడిపినప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి అని తెలియజేశారు, వాటి వలన వ్యక్తిగత ప్రాణ రక్షణ కలుగుతుందని తెలిపారు. అవగాహన ర్యాలీలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజన్న పాల్గొన్నారు. అనంతరం విద్యార్థి కళాశాలలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ వాహనం నడిపినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఎస్.వి మాధవ (మధు), వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజు ఏఎస్ఐ గోవిందరావు, సిబ్బంది కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి శిబిరాన్ని ప్రారంభించిన రిటైర్డ్ హెచ్ఎం కర్రిఅప్పారావు

విశాలాంధ్ర విజయనగరం రూరల్ :పెదపెంకి గ్రామంలో సాయిరాం మందిరం వద్ద అల్లు సత్యం తల్లి అల్లు నారాయణమ్మ జ్ఞాపకార్థ నేతాజీ గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయం స్థాపకులు ఈర్ల సంజీవనాయుడు ఏర్పాటు చేసిన కంటి శిబిరాన్ని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కర్రిఅప్పారావు ప్రారంభించారు. ఈర్ల సంజీవనాయుడు ఏర్పాటుచేసిన 175 వ కంటి శిబిరం ఈ శిబిరం లో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడం జరిగింది అందులో ఒప్తమాలిస్ట్ మౌనిక కంటి రోగుల కు 30 మందికి కళ్ళు తనిఖీ లు నిర్వహించగా అందులో ఆపరేషన్ ల కు 15 మంది ఎంపిక అయ్యారు ఎంపిక అయి న వారికి కంటి ఆసుపత్రి కి తరలించడం జరిగింది.ఆపేరేసషన్లు చేసి మీ పెదపెంకి గ్రామం ప్రజలను మా హాస్పిటల్ బస్ మీద మీ గ్రామం పంపిస్తా మ ని క్యాంపు కోర్డినేటర్ లు లక్ష్మణ్ , సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ కుమారుడు నగిరి ఈశ్వర్ రావు, కర్రి శ్రీను, జి శ్రావణ్, సాయి సమితి కన్వీనర్ బండి తవిటి రాజు కె గౌరీనాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బాడంగి: మండలం కామన్న వలస మరియు గొల్లాది గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశు ఆరోగ్య శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు ,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ, చూడి తనిఖీలు 183 పశువులకు చికిత్సలు మరియు 1000 గొర్రెలు మేకలలో లో నట్టల నివారణ మందులు వేయడం జరిగినని. డాక్టర్ ఎం సతీష్ కుమార్ నాయుడు తెలిపారు..ఈ కార్యక్రమంలో పశువైద్యులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గురువారం ఆనవరం గ్రామము మరియు పినపెంకి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించ ఉన్నామని చెప్పారు.

ఘనంగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మాజీ మంత్రి, వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్ నాథ్ జన్మదిన వేడుకలు పాయకరావు పేటలో వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి అమర్ నాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, ధనిశెట్టి బాబూరావు, దగ్గువల్లి సాయిబాబా, జగతా శ్రీను, లంకా సూర్యనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి సత్య మహేష్, ఇసరపు తాతారావు, ఎంపీటీసీ కొంతం నరేష్, సర్పంచులు పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, మేడిశెట్టి రామగోవింద్, గెడ్డమూరి శ్రీనివాసరావు, వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్ ఖన్నా, యజ్జల సత్యనారాయణ, పాలపర్తి సతీష్, పల్లెల వెంకట్, చేపల తాతాజీ, పందిరి ధర్మాజీ, నీలాపు మహేష్ రెడ్డి, నీలావు చిరంజీవి రెడ్డి, బొడ్డు హరిబాబు, బోడపాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాల యాన్ని ఆ పార్టీ సీనియర్ నాయ కులు దంతిలాడ అప్పలాచారి, విజయనగరం ఉపాధ్యక్షులు, హైకోర్ట్ న్యాయవాది దేవర ఈశ్వరరావు, ఢిల్లీ ముఖ్య ప్రముఖ్ పెంట అనిల్ సందర్శించారు. పార్టీ కార్యాలయం ఏర్పాటు పట్ల పీఎంజెజెకేవై రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బొల్లవరపు రత్న భరత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కలిగట్ల మూల స్వామి, వేముల వెంకటేశ్వరరావు, దాసరి జగదీష్, కొల్లాబత్తుల ప్రవీణ్, లాలం నాయుడు, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

2027 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్యంగా ఉండాలి

రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్ సుబ్రహ్మణ్యేశ్వరి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : 2027 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్యంగా ఉండాలని రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్ సుబ్రహ్మణ్యేశ్వర అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులతో సబ్ యూనిట్ అధికారులతో మలేరియా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రెండు వారాలకు గృహాల సందర్శన చేపట్టాలన్నారు. మలేరియా లక్షణాలు ఉంటే రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ జీవనరాణి, మలేరియా అధికారి వై.మని, విశాఖ జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, గుంటూరు జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

..

..